# ఒక సీత కథ

## చింతూరి మల్లిబాబు




"లతగారు మిమ్మల్ని అడిగానని చెప్పమన్నారు" అన్నాడు గోపి.

నాకు వెంటనే అర్థంకాలేదు. "లతా...! ఏ లత?" అడిగాను కుతూహలంగా.

"లతగారు మీకు తెలీదా? సీతాలత. ఆరోగ్యశాఖలో పనిచేస్తుంది. లోగడ మీరక్కడ పనిచేసినప్పుడు మీకు పరిచయం అట గదా!?" గోపీ వివరించాడు.

అప్పుడు గుర్తువచ్చింది సీతాలత!

అప్పట్లో ఉద్యోగరీత్యా అక్కడ పనిచేస్తున్నాను నేను. మొదట్లో ఆమెతో అంతగా పరిచయంలేదు నాకు. అప్పుడప్పుడూ బస్‌స్టాండుల్లో, రైల్వే ప్లాటుఫారాల మీదా ఆమె కనబడుతుండేది. ఆమె ఏం ఉద్యోగం చేస్తుందో, ఎక్కడుంటుందో తెలియదు.

ఆమెలో ఓ ప్రత్యేకమైన ఆకర్షణ ఉంది. అందుకే ఆమె నా కళ్ళని ఆకట్టుకుంది. అంచేత ఆమె ఎక్కడ కనిపించినా ఆమె వైపు అప్రయత్నంగానే నా చూపులు పరిగెత్తేవి. ఆమెని చూస్తుంటే ఓ అందమైన ప్రకృతి దృశ్యాన్ని చూస్తున్న అనుభూతి కలిగేది.

ఆమెని పరిచయం చేసుకోవాలనిగానీ, ఆమె నుంచి ఇంకేదో ఆశించాలనిగానీ, నేను కోరుకోలేదు. అందుకోసం ప్రయత్నించనూ లేదు. అది నా మామూలు మనస్తత్వమో, నా జడత్వమో నాకే తెలీదు.

ఒకసారి నేను ఒక గ్రామం వెళ్ళాను. అక్కడ ఆమె కనిపించింది. ఉల్లిపొర లాంటి తెల్లని దుస్తులు సుతారంగా ఎగురుతున్న దూదిపింజలా అనిపించిందామె.

ఆ వీధి వెంట తిరుగుతూ ఏవో వివరాలు రాసుకుంటోంది. ఆమె వెంట ఆమె అసిస్టెంట్ కాబోలు ఒకామె ఉంది. నేను ప్రక్క నుంచి

వెళుతోంటే నా వైపు సాలోచనగా చూసి, తన పనిలో నిమగ్నమైంది. నేను ఆమెను దాటిపోయి, కొంచెం దూరంలో నిలబడి రైతులతో మాట్లాడుతూ, ఆమె వైపు తిరిగి చూశాను.

ఆమె రాసుకోవడం ఆపి, నా వైపు చూసి, అక్కడివాళ్ళని ఏదో అడుగుతున్నట్లుంది. ఆమెవైపు నేను చూడడం గమనించి, ఆమె తల తిప్పి తన పని చూసుకోవడం సాగించింది. అప్పుడు నేను అడిగాను ఆమె గురించి - అక్కడి వాళ్ళని.

ఆమె ఆరోగ్యశాఖలో ఉద్యోగిని అనీ, కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో చురుగ్గా పనిచేస్తూంటుందనీ చెప్పారు. ఇంకా ఆమె గురించి అధికంగా వాళ్ళ వద్ద మాట్లాడటం మంచిది కాదని, విషయం మళ్ళించి, నాకు కావలసిన వ్యవసాయ వివరాలు వాళ్ళని అడిగి రాసుకుని, అక్కడి నుండి ముందుకు సాగిపోయాను.

ఆ తరువాత మరోసారి ఓ గ్రామం సమీపంలో ఆమె మళ్ళీ కనిపించింది. ఆమె అటు నుంచి ఇటు తిరిగి వస్తూంది. నేను ఇటు నుంచి వెళ్తున్నాను. ఇద్దరం దారిలో ఎదురుపడ్డాం. అది చిన్న డొంక. అటూ ఇటూ ముండ్ల పొదలు. గోతులు పడ్డ దారి. అక్కడ సైకిలు నడపడం కష్టం. ఆ సైకిళ్ళను తప్పించుకుని మనుషులు నడవడం ఇంకా కష్టం. నేను సైకిలు దిగి, అక్కడి నుండి పోతున్నాను. ఆమె కొంచెం పక్కకి ఒత్తిగిలి నడుస్తూ నావైపు ఓరగా చూసి చిన్నగా నవ్వింది.

ఆ నవ్వులో ఆత్మీయత ఉంది. ఆ నవ్వులో ఎంతో పరిచయం ఉన్నట్లు భావన ఉంది. నిర్మలత్వం ఉంది. నీటూ ఉంది. ఆ నవ్వుకు జవాబుగా మరో చిరునవ్వు నవ్వి ముందుకు సాగిపోయాను.

అప్పుడెంతో ఉత్సాహంగా ఉంది. ముళ్ళచెట్లు గాలికి కదులుతూ, ఎంతో అందంగా నృత్యం చేస్తున్నట్లనిపించాయి. పంట కోసివేయగా, కొయ్య కాలుతో బీడు భూముల్లా ఉన్న ఆ మెట్ట పొలాలు వెన్నెల బయళ్ళలా మెరిసిపోతున్నట్లు అనిపించాయి. నా మనస్సులో ఆమె ప్రతిరూపం పదేపదే ప్రతిబింబించసాగింది.

ఆ తరువాత చాలా రోజుల వరకు ఆమె నాకు కనిపించలేదు. ఆమె గురించి ఊహించడం మాత్రం మానుకోలేదు. నెల రోజుల తర్వాత తలవని తలంపుగా మరో గ్రామంలో తటస్థపడింది ఆమె.

అది మధ్యాహ్నం. ఎండ విపరీతంగా ఉంది. ఒక సమాచారం గురించి అంత ఎండలో ఆ గ్రామం వెళ్ళవలసి వచ్చింది. నేను కలుసుకోవలసిన రైతు ఇల్లు ఊళ్ళో ఒక చివర ఒక మూలగా ఉంది. వాళ్ళనీ, వీళ్ళనీ అడుక్కుంటూ అక్కడికి చేరుకున్నాను.

విచిత్రం! అక్కడికి చేరుకునే సరికి - ఆ ఇంటిముందు చల్లని చింతచెట్టు నీడలో మంచం మీద కూర్చుని ఆ ఆరోగ్యశాఖ ఉద్యోగిని, ఆమె సహాయకురాలూ కనిపించారు. ఆమె ఆశ్చర్యంతోనూ, ఆనందంతోనూ ఉక్కిరిబిక్కిరి అయిపోతూ --

"భలేవారే మీరు? ఎక్కడికి పోతే అక్కడ ప్రత్యక్షమవుతుంటారు. ఎంత తమాషా?" అంది కిలకిల నవ్వుతూ.

నవ్వుతూంటే ముత్యాల్లా మిలమిలా మెరిసిపోయే పలువరసా, పాలబుగ్గలూ అపూర్వం అనిపించాయి.

ఆ విధంగా ఆ వేళప్పుడు ఆమె అక్కడ కనిపించడం నాకు కూడా ఎంతో సంతోషం అనిపించింది.

"నాకు పని ఉన్నచోటికి మీరు పనిబడి వస్తారు. మీకు పని ఉన్నచోటుకి నేను పనిబడి వస్తాను. అంతే!" అన్నాను నేను నవ్వుతూ.

"రండి! కూర్చోండి!" ఆమె ఆహ్వానించింది తను కూర్చున్న మంచం మీదికి. నేను వెళ్ళి ఒకవైపు కూర్చున్నాను.

"ఎంతసేపైంది మీరు వచ్చి?" అడిగాను.

"ఇప్పుడే ఒక అరగంటవుతుంది" ఆమె సమాధానం.

అక్కడ ఒక ప్లాస్టిక్ బుట్ట ఉంది. అందులో ఒక వారపత్రికా, నాలుగైదు మామిడికాయలూ ఉన్నాయి. మందులూ, సిరంజీ ఇంకా ఏవో ఉన్నాయి.

ఆమె అసిస్టెంటు ఒక మామిడికాయ పెచ్చు తీస్తూ ఉంది.

"ఇవెక్కడ సంపాదించారు?" నేను అడిగాను.

"వస్తుంటే దార్లో చిన్న మామిడితోట ఉంది గదండీ! వాళ్ళనడిగాం. నాలుగు కోసిచ్చారు" ఆమె సమాధానం చెప్పింది.

"మీకు బాగానే పలుకుబడి ఉందే!"

ఆమె మనోహరంగా నవ్వింది నా అభినందనకి జవాబుగా.

పెచ్చు తీయడం పూర్తి కాగానే సీతాలత తన అసిస్టెంటు నుంచి మామిడికాయ, కత్తి తీసుకుని, మామిడికాయను ముక్కలు చేయడం మొదలుపెట్టింది.

తరువాత కొన్ని ముక్కలు నాకిచ్చి "తినండి" అంది.


## Statement of Ownership and other particulars of PRIYADATTA

form IV (See Rule 8)

1. Place of Publication :
   **CHENNAI**
2. Periodicity of Publication :
   **WEEKLY**
3. Printer's Name :
   **Srinivasan Jagannathan**
   Whether Citizen of India : **Yes**
   **Address :** 4, Sudha Royal Flats, 13th Cross Street, Hindu Colony, Nanganallur, **Chennai - 600 061**
4. Publisher's Name :
   **J.V. Seshaiah**
   Whether Citizen of India : **Yes**
   Address : 22, Madhava Perumal Koil St., Mylapore, Chennai - 600 004
5. Editor's Name :
   **M. Madhava Rao**
   Whether Citizen of India : **Yes**
   Address : 130, Radhakrishnan Road, Mylapore, Chennai - 600 004
6. Names and Address of Individuals who own the News Paper and partners or shareholders holding more than one percent of the total Capital.

   a) **Andhra Prachurana Pvt.Ltd.,**
   103/1(New),
   Luz Church Road.,
   Mylapore,
   Chennai - 600 004.

   b) **Prakatana Pvt. Ltd.,**
   103/1 (New), Luz Church Road,
   Mylapore, Chennai - 600 004.

I, **J.V. Seshaiah**, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

(sd) **J.V. SESHAIAH**,
Signature of the Publisher

01.03.2003



## తెలివి తక్కువ

నాజూకు సుందరి సొనాలిబింద్రేకు పెళ్ళయినా, అవకాశాలు ఏ మాత్రం తగ్గలేదని మరోసారి ఋజువైంది. సొనాలి ప్రెగ్నెంట్ అనే వార్తలు బాలీవుడ్‌లో గుప్పుమంటున్నాయి. ఇదే విషయాన్ని మిసెస్ సొనాలిబెహల్‌ను అడిగితే 'ఇంతక ముందు మా ఇద్దరికీ ఒకరి గురించి ఒకరికి బాగా తెలుసు. కొత్తగా తెలుసుకోవాల్సిన విషయం ఏమీ లేదు' అంది. కానీ ఇప్పుడు మాత్రం 'నేనూ, గోల్డీ ఇప్పుడప్పుడే పిల్లల్ని కనాలనుకోవడం లేదు, అయినా మేమిద్దరం ఒకరి గురించి మరొకరం పూర్తిగా తెలుసుకోవాలి. అయినా ఒక పక్క నాకు ఇటు తెలుగులోనూ, అటు హిందీలోనూ ఆఫర్స్ వస్తుంటే పిల్లల్ని కని వాళ్ళని పెంచుకుంటూ ఇంట్లో కూర్చోవడానికి నేనేమన్నా తెలివి తక్కువ దాన్నా' అని రుసరుసలాడింది. సొనాలి కేవలం సినిమాల్లో మాత్రమే కాకుండా లిమ్కా లాంటి కమర్షియల్ యాడ్స్‌లో కూడా నటిస్తూ పెళ్ళి సినిమా కెరీర్ అడ్డుకాదన్నది ఋజువుచేసింది.

నేను అవి అందుకుంటూంటే ఆమె సున్నిత హస్తం నా చేతికి తగిలింది. కాని, ఆమె అదేమీ గమనించనట్లుగానే - "ఇక మనకు ఇదే టిఫిన్ ఈ ఊర్లో, తినేయండి హాయిగా!" అంది మళ్ళీ అద్భుతంగా నవ్వుతూ.

"అవునులెండి, అంతే! ఈ కార్నర్ విలేజ్‌లో ఇంతకంటే భాగ్యం ఇంకేం ఉంది? అయినా పచ్చికూరలూ, పచ్చి కాయలూ పరమ ఆరోగ్యం అంటారు గదండీ మీ ఆరోగ్యశాఖ వారు!"

ఆమె మళ్ళీ నవ్వింది - ఆహ్లాదకరమైన చల్లని వెన్నెల్లా!

ఆ నవ్వుల మధ్య ఆ పరాచికాల మధ్య ఆమె, ఆమె అసిస్టెంట్, నేను నెమ్మది నెమ్మదిగా ఆ మామిడికాయ ముక్కలన్నీ తినేశాం. మరో మామిడికాయ కోశారు. అదీ తినేశాం. అవి పచ్చి మామిడికాయ ముక్కలు. అయినా తీయగానే ఉన్నాయి.

"ఏం పనిమీద వచ్చారు?" ఆమె అడిగింది.

"ఒక సర్వే వుందిలెండి!"

"మాది కూడా ఒక సర్వేయే లెండి!" ఆమె అసిస్టెంటు అంది.

"ఇప్పుడు మాత్రం మామిడికాయల సర్వే చేశాం హాయిగా!" అంది సీతాలత.

అందరం నవ్వేశాం.

మేం అలా మాట్లాడుకుంటూంటే ఆ ఇంటి తాలూకు వాళ్ళు మరికొందరు మా వైపు ఆసక్తిగా చూస్తున్నారు దూరం నుంచి.

"ఆడవాళ్ళై ఉండి కూడా ఈ గ్రామాలు బాగానే తిరుగుతారే?"

"మాకు వేరే పనేముందీ? అయినా ఇలా వెనకబడిన ప్రాంతాల మారుమూల గ్రామాలు తిరిగి పనిచేయడం నాకు సరదా. ఏమాత్రం కష్టమనిపించదు".

"అందరూ మీలాంటి వాళ్ళే అయితే ఎంత బాగుం టుంది?"

"మీరు మాత్రం బాగా పనిచేయటంలా?"

"నేనా? భలేవారే!" నవ్వాను.

"అదేమిటి నేనెక్కడికి పోతే అక్కడికి వస్తున్నారు!"

"నేను మీ కోసం రావడంలేదండీ!"

"అదే, మీ పనిమీద మీరు వస్తున్నారు. ఈ లెక్కన నేను బాగా పనిచేస్తుంటే, మీరు కూడా బాగానే పనిచేస్తున్నట్లు గదా!"

మళ్ళీ నవ్వాం!

మీరు పుస్తకాలు బాగా చదువుతారనుకుంటా?"

"అవునండీ! పుస్తకాలన్నా, పత్రికలన్నా చచ్చే పిచ్చి నాకు. ఈ మధ్యన పత్రికల్లో భలే సీరియల్సు వస్తున్నాయండి. యమ సస్పెన్సు, యమ థ్రిల్. వారంవారం చదవకపోతే నాకు పిచ్చెక్కినట్లుంటుంది."

"మీ ఆకారంచూసి, మీరే జబ్బూ లేని మనుషులనుకున్నాను" నా మాటలకు ఆమె విస్తుపోయింది.

"నిజమండి! నాకే జబ్బూ లేదు".

అది కాదండి నేననేది! మీకు పుస్తకాలు చదివే జబ్బుంది గదాని!"

ఆమె విరగబడి నవ్వింది.

"మీరు కూడా పుస్తకాలు చదువుతారా?" ఆమె ఆసక్తిగా అడిగింది.

"నాకు చదవడానికి అంత అవకాశం ఉండదండి! నాకు నిత్యం ప్రజల మధ్య, పర్యటనలతోటి సరిపోతుంది!"

"మీకేమండి? మీరు ఆఫీసర్లు!"

"అవును ఆఫీసులేని ఆఫీసర్లం!"

"అదేం?"

"అవును. మీకు కనీసం ఒక అసిస్టెంటైనా ఉన్నారు. మాకేదీ లేదు. మేమే ఆఫీసర్లం, మేమే అటెండర్లం. ఎన్నో సమస్యలు, ఎంతో బాధ్యత. ఊపిరి సలపదు. నిరాయుధుడైన యోధుడు ప్రత్యర్థుల మధ్య నిలబడి పోరాటం చేసే లాంటిది మా ఉద్యోగం. విశ్రాంతికీ, వినోదానికీ ఇందులో స్థానం లేదు" నా మాటలు బరువుగా, భారంగా బయటకి వచ్చాయి.

ఆమె నా ముఖంలోకి సానుభూతిగా చూసింది.

"మీ ఉద్యోగంలో ఇంత బాధ ఉందా?" ఆమె సానుతాపంగా అంది.

"ఏదోలెండి! కడుపులో ఉన్న బాధ సందర్భం వచ్చినప్పుడు కట్టలు తెంచుకుని బయట పడుతూ ఉంటుంది. మనం మానవమాత్రులం గదండీ!"

"అంతేలెండి! మా ఉద్యోగంలో కూడా ఎన్నో సమస్యలూ, బాధలూ ఉన్నాయండి. బయటికి చెప్పుకోలేనివి కూడా కొన్ని ఉంటాయి. కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుంది. ఏం చేస్తాం? పొట్ట కోసం ఈ దేశం మీద పడ్డవాళ్ళం. ఎన్నిటికైనా భరించక తప్పదు. ఈ తెల్లటి బట్టల వెనక, ఈ తియ్యటి నవ్వుల మాటున ఎంతో చీకటిని దాచుకుంటున్నాం!" ఆమె ఎంతో పరితాపంగా అంది.

సరదాగా ప్రారంభమైన సమావేశం బరువుగా, భారంగా ముగిసింది.

మరికొన్ని రోజులకు నేను ఒక గ్రామం వెళ్ళి పని చూసుకుని తిరిగి వస్తున్నాను. ఆ వీధి మలుపులో సీతాలత ఎదురైంది.

మళ్ళీ ఆశ్చర్యం, సంతోషం.

ఆమె ఎప్పటిలాగే ఆహ్లాదంగా నవ్వింది. అందులో మళ్ళీ అద్వితీయమైన అందం.

"అరె, మా ఊరు వచ్చి, మా ఇంటికి రాకుండా పోతున్నారే?" అంది.

"ఇది మీ ఊరా? అలా అని నాకేం తెలుసు?" నేను ఆశ్చర్యంగా ప్రశ్నించాను.

"మీకు తెలుసేమో ననుకున్నాను!" ఆమె సాలోచనగా అంది.

"మీరు అడగలేదుగా!" ఆమె అంది.

"అయితే ఇందులో ఎవరిది తప్పు?"

"ఎవరిది తప్పో ఆ తరువాత ఇంటికి వెళ్ళి తీరికగా ఆలోచించి మరొకప్పుడెప్పుడేనా చెప్పండి. ఇప్పుడు మాత్రం మా ఇంటికి రండి!" ఆమె అర్థించింది.

ఆమె మాట కాదనలేదు నేను. కాదనవలసిన అవసరమూ లేదు. ఆమె విషయంలో బెట్టు చేయవలసిన భేషజమూ లేదు. ఆమెను అనుసరించాను.

ఆమె ఇప్పుడు మల్లిపువ్వుల వంటి తెల్లటి దుస్తుల్లోనే ఉంది. వేసవికాలం చల్లని ఉదయకాంతిలో, ఆమె నడుస్తున్న చంద్రరేఖలా ఉంది.

ఇంటికి వెళ్ళాం. ఆ ఇల్లు చిన్న గడ్డి ఇల్లు. ఆ గ్రామం చాలా చిన్నది. అక్కడ రెండో మూడో పెంకుటిళ్ళు తప్ప మిగతావన్నీ గడ్డి ఇళ్ళే. అంతా రైతులూ, వ్యవసాయ కార్మికులూను. అంత అనాగరిక ప్రపంచంలో ఇంత నాగరిక యువతి ఒంటరిగా ఎలా ఉంటున్నదో ఆశ్చర్యం వేసింది. ఆమె సహజంగా ఎంతో ధైర్యస్థురాలై ఉండాలి. లేదా ఆమె ఒక సందర్భంలో చెప్పినట్లు పొట్ట కోసం జీవనపోరాటం జరిపే తత్వమైనా ఆయి ఉండాలి. మరోలా ఊహించడానికి నాకు మనస్కరించలేదు.

అందమైన చందమామలో కొంత కళంకముంటే ఉండవచ్చుగానీ, ఆమెలో ఏ విధమైన దోషమూ లేదనిపించింది.

ఆ ఇల్లు రెండు భాగాలుగా ఉంది. ఒక భాగంలో ఇంటివాళ్ళు, మరో భాగంలో ఈమె.

ఆమె నన్ను మధ్యగదిలోకి తీసుకువెళ్ళింది.

అక్కడ కుర్చీలో కూర్చోమంది.

నేను ఆ వాతావరణం పరిశీలిస్తున్నాను.

ఒకవైపు చిన్న డ్రెస్సింగ్ టేబుల్ ఉంది. అక్కడ ఒక అద్దం, దాని ముందు రకరకాల కాస్మొటిక్స్ ....

ఆమె నిసర్గ సుందరమైన అందం లాగే, అతి నాజూకైన ఆమె మనసులాగే, ఆమె నివాసం కూడా హాయిగా, ఆహ్లాదంగా, నిర్మలంగా, నీటుగా ఉంది.

"ఇదేనండి మా పర్ణశాల. నా అంతఃపురం. ఈ కుగ్రామంలో మంచి వసతి ఉన్న ఇళ్ళు చాలా తక్కువ. అదీగాక మా లాంటి పెళ్ళికాని ఆడ ఉద్యోగులకి ఇక్కడ ఇల్లు దొరకడం కూడా అంతంత మాత్రమే. కొన్నికొన్ని చోట్ల వాళ్ళు ఇస్తామన్నా మేం ఎగిరి గంతేసి అందులో చేరకూడదు. ముందు వెనకలు బాగా ఆలోచించాలి. ఈ ఇల్లుగల వాళ్ళు బీదవాళ్ళు. చాలా మంచివాళ్ళు. నాకు అన్ని విధాలుగా సహకరిస్తుంటారు. నాకిక్కడ సేఫ్టీగా, సౌకర్యంగా ఉంది" ఆమె చెప్పింది.

నేను అనుమానంగా నవ్వాను.

ఆమెకు దానర్థం తెలియలేదు.

"మీకూ నచ్చిందన్న మాట!"

"మీరు నచ్చారుగా!"

"భలేవారే! నేను నచ్చితే నా వ్యవహారాలన్నీ నచ్చినట్లేనా?" ఆమె అర్థవంతంగా నవ్వింది.

ఈసారి అర్థం చేసుకోవడం నా వంతైంది.

కాని ఆమె మాటలు, ఆమె భావం నాకు స్పష్టంకాలేదు. నా అజ్ఞానాన్ని దాచుకోవడానికి ఒక నవ్వు విసిరాను.

నవ్వు నిజంగా ఒక సర్వజ్ఞుని వరం!

"కూర్చోండి! ఇప్పుడే వస్తాను!"

నా ముందు మూడు నాలుగు పత్రికలు పడేసి, ఆమె వంటగదిలోకి వెళ్ళింది.

కొంత సేపటికి ఒక ప్లేటుతో ఆమె తిరిగి వచ్చింది.

స్టూలు తీసుకువచ్చి నా ముందు వేసి, దాని మీద ఆ ప్లేటు ఉంచింది.

అందులో నాలుగు పెద్దపెద్ద సున్నుండలు.

నేను నవ్వాను మళ్ళీ.

"ఎందుకు నవ్వుతున్నారు? పల్లెటూరు నాటు టిఫిన్ పెట్టాననేగా?"

"కాదు. నాకు కావలసిన టిఫినే పెట్టారు. అయినా నేనూ పల్లెటూరువాణ్ణే. సున్నుండలంటే నాకు చాలా యిష్టం. నాగరికత పెరిగి ఇలాంటి పాత వంటకాలన్నీ మానేస్తున్నారు. "

"సంతోషం! మొన్న మా అమ్మగారు వచ్చి ఇక్కడ వారం రోజులుండి పోయారు. అప్పుడామె చేసి పెట్టింది. సున్నుండలంటే నాకు కూడా భలే ఇష్టమండీ! చాలా రోజులు నిలవుంటాయి. పుష్టికరమైన, రుచికరమైన ఆహారం. బుద్ధి పుట్టినప్పుడల్లా తినొచ్చు. ఇలా మీ లాంటి గెస్టులెవరైనా వస్తే, ఈ పల్లెటూళ్ళో మరో టిఫిను కోసం తడుముకోకుండా వడ్డించెయ్యొచ్చు. రెడీమేడ్ ఫుడ్!" ఆమె తృప్తిగా అంది.

ఆమెలో కృత్రిమత్వం లేదు. ఆదరణ, ఆప్యాయత, మర్యాద, మన్నన, స్నేహం, సౌశీల్యం ఆమె సహజ లక్షణాలు అనిపించాయి!

ఒకటి రెండు సున్నుండలు తిని మిగతావి వదిలేశాను.

"భలేవారే! అవి కూడా తినండి! మీకిష్టమన్నారుగా!" అంది దగ్గరకొచ్చి ఆత్మీయంగా.

"ఇష్టమని మరీ ఎక్కువగా తినడం బాగోదు. జీవితానికి కొన్ని పరిమితులున్నట్లే ఆహారానికి కూడా కొన్ని నియంత్రణలుండాలి" అన్నాను.

"మీ సిద్ధాంతాలకేమిగానీ, రెండేగా మిగిలినవి. తినండి! ఏమంత ఎక్కువ కాదు" అంది ఒక సున్నుండ చిదిపి, ప్లేటు దగ్గరికి తోస్తూ.

## వెరీ గ్రేట్!

'జిస్మ్' సినిమాలో అందాలను అవలీలగా ఆరబోసిన ఎక్స్‌పోజింగ్ క్వీన్ బిపాసాబసు 'జిస్మ్'లో ఓవర్ ఎక్స్‌పోజింగ్ చేసి సినిమా ఫీల్డ్‌లో నిలబడాలనే మీ ఆశ నెరవేరుతుందనుకుంటున్నారా అని అడిగితే కోపంగా ఓ చూపు చూసి అస్సలు మీరు నా గురించి ఏమనుకుంటున్నారని విరుచుకుపడింది. నా సినిమాల్లో మీకు బట్టలు నిండుగా వేసుకొని యాక్ట్ చేసిన సీన్స్ కనపడవా? ఎప్పుడూ ఇలాంటి ప్రశ్నలే వేస్తారు. ఇవే ప్రశ్నలను మిగతా హీరోయిన్లను ఎందుకు అడగరు అంటూ కస్సుమంది. పాత్ర డిమాండ్‌ను బట్టీ అలా చేయాల్సి వస్తుంది. నిండుగా దుస్తులు వేసుకునే వారు సినిమా హీరోయిన్లుగా పనికిరారు అనే ఓ స్టేట్‌మెంట్‌ను కూడా పారేసింది.





కాదు కూడదంటే, తన చేతులతోనే బలవంతంగా తినిపించేలా ఉందనిపించి, అవి కూడా తినేశాను.

నిజానికి ఒకటి రెండు సున్నుండలతోనే సరిపోయింది. నేయీ, తీపీ మొహం కొట్టేశాయి. అదీ గాక అవి పెద్ద సైజు సున్నుండలు. కాని ఆమె బలవంతం వల్ల, ఆమె తృప్తి కోసం అవన్నీ తినక తప్పలేదు.

తరువాత ఆమె యిచ్చిన టవలుతో చేతులు తుడుచుకున్నాను.

ఇంతలో ఆమె హార్లిక్సు తీసుకువచ్చింది పెద్ద కప్పులో.

"భలేవారే? ఇదంతా ఎందుకు? ఇంకో ఖాళీ కప్పు తీసుకురండి! మీరు కూడా తాగుదురుగాని సగం" అన్నాను.

"నేను కూడా తాగుతానండీ! నాకుంది. ఇదంతా మీకే!" అంటూ ఆమె లోపలికి వెళ్ళి తనో కప్పు హార్లిక్సు తెచ్చుకుని, నాకెదురుగా మరో కుర్చీలో కూర్చుంది.

"ఇదంతా నాకొద్దు. మీకు కొంచెం పోస్తాను పట్టండి!" అన్నాను.

"కాదు. మీరు తాగాల్సిందే!" ఆమె లేచి దూరంగా జరిగి నించుంది.

"సరేలెండి. మీకు పోయనులెండి! భయపడకుండా ఇలా దగ్గరగా వచ్చి కూర్చోండి!" అన్నాను. ఆమె వచ్చి కూర్చుంది.

ఇద్దరం హార్లిక్సు తాగుతున్నాం కమ్మగా ...

ఆ తరువాత అడిగాను - "ఇంకేమిటి విశేషాలు?"

"మీరే చెప్పండి!" ఆమె ఎదురు సమాధానం చెప్పింది.

"మీ ఇంటికి వచ్చాను కాబట్టి మీరే చెప్పాలి!"

"ఏం చెప్పమంటారు?"

"మీరీ ఉద్యోగంలోకి ఎందుకు వచ్చారు? మీ యిష్టంతోనేనా? మీవాళ్ళ ప్రోత్సాహంతోనా? అసలు మీ ఉద్దేశం ఏమిటి? మీ అభిరుచులేమిటి? ఇలా అడుగుతున్నందుకు మీరేం అనుకోవద్దు. ఇష్టం కాకపోతే చెప్పడం మానెయ్యవచ్చు".

"అబ్బే ఇందులో చెప్పక పోవడానికేముంది? మేమేం గొప్పవాళ్ళం కాదు. ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్.లు చదవడానికి మాది మామూలు సామాన్య కుటుంబం. అనవసరమైన డాబులకు, దర్పాలకు పోయేదాన్ని కాదు. లక్షలకి లక్షలు కట్నాలు పోసి, మావాళ్ళు నాకు పెళ్ళి చెయ్యలేరు. అలాగే మా కుటుంబం బాధ్యత కూడా నేను కొంత భరించవలసి వుంది. ఉద్యోగం చెయ్యడానికి సరదాపడిగానీ, ఈ ఉద్యోగమే చెయ్యాలని ఇంట్రెస్టు ఉండి ఇందులో చేరలేదు. అందుబాటులో ఉండి, అవసరార్థం ఇందులో చేరాను. అంతకుమించి మరేం లేదు" ఆమె చాలా ప్లెయిన్‌గా, ఫ్రాంక్‌గా మాట్లాడింది.

"ఈ ఉద్యోగ జీవితంలో మీ అనుభవాలెట్లాంటివి?"

"చాలా చేదు అనుభవాలు! కొన్ని తీయని అనుభవాలు కూడా ఉన్నాయనుకోండి! అట్లాంటివి చాలా రేర్! ఈ సమాజంలో కృతజ్ఞతా భావం చాలా తక్కువ. స్వార్థం, ద్రోహం ఎక్కువ. మానవత్వంతో, నిజాయితీతో బ్రతకడం చాలా కష్టం ఈ జనంలో. ఈ లోకం నిజంగా ఒక లంక. ఇందులో రాక్షసులే అధికం. రాముళ్ళు చాలా స్వల్పం" ఆమె అంది.

ఆమె అనుభవాలే ఆమె మాటలకు ప్రతిస్పందనలనిపించాయి.

వాతావరణం గంభీరం అయినట్లనిపించింది. కొంత రిలీఫ్ కల్పించాలనిపించింది.

"అయితే ఈ లంకలో మీరొక సీతన్న మాట!" అన్నాను నవ్వుతూ.

"మీలాంటి రాముళ్ళు కూడా ఉన్నారు" ఆమె ఉల్లాసంగా నవ్వింది.

ఆ తరువాత అతి బలవంతంమీద ఆమె వద్ద సెలవు తీసుకుని వచ్చాను భోజనం చేసి వెళ్ళమని బ్రతిమాలుతున్నా ఆగకుండా.

కొద్ది రోజులకే నాకు అక్కడి నుండి ట్రాన్స్‌ఫర్ అయింది. దూరంగా ఇటువైపు వచ్చివేశాను.

తెల్లని శరత్ మేఘంలా, విప్పారిన కలువలా, నడయాడే హంసలా, మురిపించే నెలవంకలా సీతాలత అప్పుడప్పుడూ నా మనోపథంలో మెరిసేది!

ఇన్నాళ్ళకు గోపీ ఆమె సందేశం మోసుకువచ్చి, వినిపించేసరికి ఒక్కసారి గతమంతా నా మనస్సులో మెరిసిపోయింది!

"మధురస్మృతులు జ్ఞాపకమొస్తున్నాయి కాబోలు!" గోపీ మందహాసం చేశాడు.

సమాధానంగా నేను చిరునవ్వు నవ్వాను.

"లోగడ మీరిద్దరూ ప్రేమికులు కాబోలు!"

"ప్రేమికులమేం కాదు. స్నేహితులం మాత్రమే"

"అంతేనంటారా?" గోపీ సంశయం.

"ఒక స్త్రీకి, ఒక పురుషుడికి మధ్యనున్న ప్రతి అనుబంధాన్నీ ప్రేమనో, కామమనో అపోహ పడడం ఈ ఎదిగీ ఎదగని మనుషుల లక్షణం! మా గురించి ఎవరే విధంగా అనుకున్నా మాకేం అభ్యంతరంలేదు. ఈసారి సీతాలత కలిసినప్పుడు నేను కూడా అడిగానని చెప్పండి!" అన్నాను తాపీగా.

"అంతేనా?" అన్నాడు గోపీ నిరుత్సాహంగా.

"ఈనాడు ఉప్పెనగా వస్తున్న లవ్ హారర్ సస్పెన్స్ థ్రిల్లింగ్ స్టోరీ లాంటిదేం కాదు - ఈ సీత కథ. మామూలు సీత కథ" అన్నాను.

"అంతేనంటారా?" గోపీ సందేహం.

"కొత్త కథేమన్నా ఉంటే నువ్వు చెప్పు వింటాను మై డియర్ ఫ్రెండ్!"

"అబ్బే! నాకేం తెలీదు!" అన్నాడు తడబడుతూ.

"అలాగైతే ఆల్‌రైట్. వస్తా! అక్కడికి వెళ్ళాక ఉత్తరం రాయి!" అని ఆ యువ మిత్రునికి షేక్ హేండ్ ఇచ్చి అక్కడి నుండి వచ్చివేశాను.

"సీతాలత గారిని రాయమంటాను!" వెనక నుంచి కేక వేస్తున్నాడు గోపీ.

"ఓ.కే."

నా స్కూటర్ మరింత స్పీడ్‌గా ముందుకు దూసుకుపోయింది. ❁

## కొత్త హీరోయిన్

*బిట్స్ పిలానీ నుంచి బిటెక్ చదవిన కనిక అనే భామ మణిరత్నం 'ఫైవ్‌స్టార్స్'తో సినీరంగ ప్రవేశం చేసింది. పనిలో పని తెలుగులో కూడా శ్రీకాంత్ సరసన నటిస్తూ రెండు భాషల్లో హీరోయిన్‌గా రాణించాలని ప్రయత్నిస్తోంది. అయితే తెలుగులో ఈ ముద్దుగుమ్మ పేరును దివ్యగా మార్చారు. 'ఓ చినదాన' డైరెక్టర్ ఇ. సత్తిబాబు దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో నటిస్తోంది.*